ఫైనాన్సులో ఉన్న ట్రాక్టర్లను లీజు పేరుతో రైతులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 2 నవంబర్ 2026 పేజీలు : 8



ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే

రైతు కుటుంబాలకు బీఆర్ఎస్ భరోసా

పుష్కలంగా నీరన్నా సాగుకు అందించని దుస్థితి

రైతుల కన్నీళ్లు తుడిచేదె ప్పుడు?

రెండేళ్లు ఓపిక పట్టండి

మళ్లీ కేసి ఆర్ వస్తారు... రైతుల కన్నీళ్లు తుడుస్తాడు

రైతు గర్జన సభలో ప్రభు త్వంపై విమర్శలు..

పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్..

6

కొర్టా-చనాకా ప్రాజెక్టుపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలి



నాసిరకం పనులతో కాలు వలు కూలిపోతున్నాయి

ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



కొమురం భీమ్ స్ఫూర్తితో కలిసి కట్టుగా ముందుకు











ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ బజార్ హత్నూర్‌లో కొమ రంభీం విగ్రహావిష్కరణ

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1,(ప్రజా జ్యోతి) జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీ గిరిజనుల విముక్తి కోసం నిజాం సర్కార్‌తో విరోచితంగా పోరాడి అమరుడైన కొమురం భీమ్ స్ఫూర్తితో అందరం కలిసి కట్టుగా ముందుకు సాగుదా మని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు.ఆదివారం బజార్ హత్నూర్ మండల కేంద్రం లో గిరిజనుల ఆరాధ్య దైవం జల్, జంగ ల్, జమీన్ నినాదంతో గిరిజ నుల్లో చైతన్యం తెచ్చిన కొ మరం భీమ్ నూతన విగ్రహాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్ ఆవిష్కరించారు. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఆట పాటలుఆడుతూ పాడుతూ ఎంపీని ఘణంగా ఆహ్వానం పలికి విగ్రహావిష్కరణ చేశా రు.అనంతరం ఏర్పాటు చే సిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ కుమరం భీం స్ఫూర్తితో అందరూ కలసి కట్టుగా ముందుకు వెళదా మని అన్నారు.ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్‌రావు, మాజీ రైల్వేబోర్డు మెంబర్ గుండ్ల వెంకట రమణ, ఇచ్చోడ సర్పంచ్ జలై జాకు, నాయకులు అల్కా గణేష్, పాక్స్ చైర్మెన్ వెంకన్న, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, నానం రమణతో పాటు మండల ఆదివా సి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు బావి తరాలకు అందించాలి





ఎమ్మెల్యే పాయల శంకర్ ఆదిలాబాద్‌లో కుమ్రం సూరు విగ్రహ ఆవష్కరణ

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1,(ప్రజా జ్యోతి) ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతునే భావి తరాలకు అందించా ల్సిన బాధ్యత అందరి పై ఉందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోఏర్పాటు చేసిన కుమ్రం సూరు విగ్రహాన్ని ఆవిష్కరించారు.దీనికి ఎమ్మెల్యేముఖ్య అథితిగా హాజరై విగ్రహం వద్ద ఆది వాసీ సంప్రదాయం ప్రకారం పూజలు చేసి విగ్రహాన్ని ఆ విష్కరించారు. అనంతరం రెవెన్యూ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దండారి బృందం ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడేలా చేసిన నృత్యాలతో ఆలరించారు. ఈ కార్యక్ర మంలో కొలం నేవా సంఘం రాష కొడప సోనేరావ్, జిల్లా అధ్యక్షుడు మాడవి గోవింద్ రావు, కుమ్ర జంగు, కొడప భీంరావు, మాడవి జలీంరా వు,మేస్రం భాస్కర్, గేడం కేశవ్, కుమ్ర రాజు, తదిత రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఆదివాసులు తమ సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాలకు అందించాలన్నా రు. ఆదివాసీ హక్కులు, వారి గుర్తింపు, చట్టాల సాధన కోసం ఉద్యమించిన యోధుల చరిత్రతెలియజేసేల గ్రామగ్రామన వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసులుగంజాయి పంటలు వేయొద్దని సూచించారు. అన్యాయంగా పోలీ సులు గంజాయి కేసులు పెడితే వారికి మద్దతుగా ఉంటానని తెలిపారు. యువత చెడు అలవాట్లు,మాద కద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. గంజాయి సాగు కాకుండా ఇతరకార్య క్రమాలు, స్వయం ఉపాధి కోసం తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కుమ్రం సూరు విగ్రహాన్ని రోడ్డుకు మధ్యలో ఎలా పెడుతారని చాలా మంది అనేక రకాలుగా అన్నారని, వారి మాటలు పట్టించుకోకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించు కోవడం జరిగిందన్నారు.

ఫైనాన్సులో ఉన్న ట్రాక్టర్లను లీజు పేరుతో రైతులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

ప్రధాన నిందితుడితో పాటు 4 గురు స్థానిక ఏజెంట్ల అరెస్ట్

మహారాష్ట్రకు అక్రమంగా తరలించిన రూ 40 లక్షలవిలు వచేసే 6 ట్రాక్టర్ల స్వాధీనం

నిందితులపై ఇంద్రవెల్లి, ఉట్నూర్, తాంసి, బేల పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు

రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ట్రాక్టర్ల ను తరలిస్తున్న ముఠా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1,(ప్రజా జ్యోతి) ఫైనాన్స్ వాయిదాలు చెల్లిం చలేని రైతులను లక్ష్యంగా చేసుకుని, లీజు పేరుతో నమ్మించి ట్రాక్టర్లను మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, ప్రధాన నిందితుడి తో పాటు 4 గురు స్థానిక ఏ జెంట్లను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. వివరాలు ఇలా ఉన్నాయి మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన యోగేష్ పాటిల్, సోహెల్ రెహాన్, ఆసిఫ్ అనే ముగ్గురు వ్యక్తులు, మరో ఇద్దరు పీతాంబర్, అంబరావులతో కలిసి ముఠాగా ఏర్పడి ఆదిలాబాద్ జిల్లాలోని ఫైనాన్స్ ట్రాక్టర్ యజమానులను లక్ష్యంగా చేసుకున్నారు. ట్రాక్టర్లపై ఉ న్న ఫైనాన్స్ బకాయిలను తామే చెల్లిస్తామని నమ్మించి, లీజు ప్రాతిపదికన ట్రాక్టర్లను తీసుకుని మహారాష్ట్రకు తరలించారు.ఈ విధంగా ఇంద్రవెల్లి మండలంలో 4, బేలా మండలంలో 3, ఉట్నూర్ మండలంలో 1, తాంసి మండలం లో 1 ట్రాక్టర్ చొప్పున మొత్తం 9 ట్రాక్టర్లను తరలించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.ఈ ము ఠాకు స్థానికంగా కొందరు వ్యక్తులు సహకరిస్తూ రైతులను నమ్మించి ట్రాక్టర్లను అప్పగిం చేలా చేశారు. ఇందుకు గాను ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10, 000 చొప్పున కమిషన్ తీసుకున్నట్లు గుర్తించారు. విశ్వసనీయ సమాచారంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒక బృందం మహారాష్ట్రలోని అమ రావతికి వెళ్లి 5 ట్రాక్టర్లను, మరోబృందం చిక్లీ ప్రాంతంలో ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుంది. మొత్తం 6 ట్రాక్ట ర్లను రికవరీ చేసి, ఈ మోసానికి పాల్పడిన ప్రధాన నిందితుడు యోగేష్ పాటి ల్‌తో పాటు స్థానికంగా స హకరించిన నలుగురిని అ రెస్ట్ చేశారు.

అరెస్ట్ అయిన నిందితులు

యోగేష్ పాటిల్ -- అమరా వతి, మహారాష్ట్ర.కుమ్మరి శ్యామ్ రావు ఇంద్రవెల్లి. వాగుమారి కేశవ్ -- ఇంద్రవె ల్లి.పీతాంబర్ , గట్టేపల్లి ఇంద్రవెల్లి మండలం.అంబరావ్, నర్సాపూర్ ఉట్నూరు మండలం లను అరేస్ట్ చేసినట్లు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

జాన్ డీర్ -- 2,స్వరాజ్ -- 2,

మహీంద్రా -- 1,పవర్ ట్రాక్ -- 1, లను స్వాదీనం చేసు కున్నట్లు తెలిపారు.ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని ప రిస్థితుల్లో ఉన్న ట్రాక్టర్ యజమానులు లీజు పేరుతో వచ్చే గుర్తుతెలియని వ్య క్తు లను నమ్మి తమ వాహనాల ను అప్పగించవద్దని ఎస్పీ సూచించారు. ఫైనాన్స్ బకాయిలు చెల్లిస్తామని చెప్పే వ్యక్తుల వివరాలను పూర్తిగా పరిశీలించాలని, ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కో రారు. జిల్లాలో అమాయక రైతులను లక్ష్యంగా చేసుకు ని మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని వారికి సహాయ సహకారాలు అంది స్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏ ఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్ర సాద్,ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

ఖానాపూర్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక.

ఖానాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి)నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖానా పూర్ నియోజకవర్గ ఎం ఈ ఎఫ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొరుట్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా ముంగనూరి నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగర్తి నాగరాజు (కార్య నిర్వాహక అధ్యక్షులు), కోశా ధికారిగా కూటాల గంగన్న, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీగా జూనార పు సునీత, ప్రచార కార్యదర్శిగా సుద్దల సాగర్ (హెల్త్ డిపార్ట్మెంట్), గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ . శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ గా జన్నారపు ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా లింగాల ప్రభాకర్ (ఇరిగేషన్), దివ్వరపు పవన్ (రెవిన్యూ), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జన్నారపు నరేందర్ జన్నారపు అమోష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మానాల శంకర్, జన్నారపు భూమన్న, చెట్పల్లి గణేష్ లను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం



ఈ ఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుంటాల వెంకటి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గడ్డం మహేంద్ర ముష్టం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోజన్న కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వంత గూటికి కమిటివాడ సర్పంచ్ ఉపసర్పంచ్, గ్రామ స్తులు



భీంపూర్, నవంబర్ 1,(ప్రజా జ్యోతి) ఇటీవల తెరాస లో చేరిన భీంపూర్ మండలంలోని కంటివాడ గ్రామ సర్పంచ్ మడావి మాధ వ్, ఉపసర్పంచ్ మడావి మంతు తిరిగి స్వంత గూటి అయినా బీజే పీలో చేశారు. ఈ మేరకు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ వారిని సాధారణంగా ఆహ్వానించి బీజేపీ పార్టీ కండువా వేశారు.వారితో కలిసి లింగు పటేల్, మరప ప్రవీణ్, జెంగు, మహేందర్, తుల్సిరామ్, ప్రభాకర్, అవినాష్, ఇంకా 30 మంది బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాంసీ మాజీ జడ్పీటీసీ తాటిపల్లి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ గడ్డపై ఆదివాసి సకల కళా వైభవం

రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడు కల్లో తెలంగాణ ఆదివాసి క ళాకారుల అద్భుత ప్రదర్శన



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1, (ప్రజా జ్యోతి) గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో సర్దా ర్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో తెలం గాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న ఆదివాసి డప్పు కళా కారులు తమ అద్భుత ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ ఆదివాసి డప్పు దరువులతో కార్యక్రమ ప్రాంగణాన్ని మార్మో గిస్తూ, తెలంగాణ ఆదివాసి కళా వైభవాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పా రు.ఈ సందర్భంగా డప్పు కళాకారుల బృంద నాయకులు కాత్లే శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి, హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశం లోని సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి జాతీయ సమైక్యతకు విశేష కృషి చేశారని, అందుకే ఆయనను భారత ఉక్కు మనిషి, భారతదేశ ఏకీకర్తగా దేశ ప్రజలు గౌరవిస్తారని పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్ కా ర్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం లోకారి, రాజుల్ గూడ గ్రా మానికి చెందిన ఆదివాసి డప్పు కళాకారులుకు పాల్గొనే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందన్నారు.ఆదివాసి సంప్ర దాయ కళలను, కళాకారుల ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయి వేదికపై తమకు అవ కాశం కల్పించిన ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు, సంబంధిత సాంస్కృతిక సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అనేక మంది కళాకా రులు పాల్గొన్న ఈ వేడుకల్లో తెలంగాణ ఆదివాసి డప్పు కళాకారులు తమ ప్రత్యేక మైన కళా నైపుణ్యంతో ప్ర శంసలు అందుకోవడం ఆదివాసి సమాజానికి గర్వకార ణమని అన్నారు. ఆదివాసి కళలు కేవలం వినోద సాధ నాలు మాత్రమే కాకుండా, మన పూర్వీకుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్య వహారాలకు ప్రతీకలని, ఇ లాంటి జాతీయ వేదికల ద్వారా వాటికి మరింత గు ర్తింపు లభి స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో డప్పు కళాకారులు తిరుపతి, ప్రవీణ్, ఆనంద్, కార్తీక్, శంకర్, రాము, మధు, మోహన్, వీరేష్, శేఖర్, రవి కిరణ్, అభిషేక్, జంగు, చర ణ్,హర్షవర్ధన్, అఖిల్, ఆంజనేయం, పవన్ తదితరలు పాల్గొన్నారు.

కొర్టా--చనాకా ప్రాజెక్టుపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలి





నాసిరకం పనులతో కాలు వలు కూలిపోతున్నాయి
ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 01,(ప్రజా జ్యోతి) కోర్టా, చనాకా ప్రాజెక్టు పై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కొర్టా--చనాకా ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు నిర్మాణ పనులను, కాలువల పరిస్థి తిని క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోట్లాది రూపా యల ప్రజాధనంతో నిర్మించిన కొర్టా--చనాకా ప్రా జెక్టు కాలువలు నాసిరకం పనుల కారణంగా దెబ్బతింటూ, కూలిపోతుండటం తీ వ్ర ఆందోళన కలి గిస్తోందని అన్నారు. నిర్మా ణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిం చకపోవడం, పనుల పర్య వేక్షణలో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని పే ర్కొన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులకుసంబంధించిన ఒప్పందాలు, టెండర్లు, అంచనాలు, నిధుల విడుదల, పనుల అమలు తదితర అంశాల పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అప్పటి ప్రభుత్వంలోఈ పనుల కేటాయింపు, అమలు, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన ప్రజాప్రతి నిధులు, రాజకీయ నాయకుల పాత్రను సైతం విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ ఖజానాకు జరిగిన నష్టాన్ని అధికారికం గా అంచనా వేసి, బాధ్యులై న కాంట్రాక్టర్లు, అధికారులు, ఇతరుల నుంచి నష్టపరిహా రాన్ని రికవరీ చేయాలని స్పష్టం చేశారు. సుమారు రూ. 1,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా 50 వేల ఎక రాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉన్న ప్పటికీ, కాలువల నిర్మాణం అసం పూర్తిగా ఉండటం, నిర్మించి న పనులు సైతం దెబ్బతి నడం వల్ల రైతులకు ఆశించిన ప్రయోజనం అందడం లేదన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రజాధన పరిరక్షణ దృష్ట్యా ముఖ్యమంత్రి ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విజిలెన్స్ విచారణకు ఆదేశిం చాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. విచారణలో తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కోవాలని కోరారు.

గులాబీ దళపతి రాకతో చిగురించిన ఉత్సాహం!

--నేరడిగొండలో కేటీఆర్‌కు వెల్కమ్ చెప్పిన
ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ శ్రేణులు

నేరడిగొండ, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రైతు గర్జన సభకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు నేరడిగొండ టోల్‌గేట్ వద్ద బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కేటీఆర్ రాక సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో టోల్‌గేట్ వద్దకు తరలివచ్చారు. గులాబీ జెండాలు చేతబూని, పార్టీ నినాదాలతో తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.కేటీఆర్ నేరడిగొండ టోల్‌గేట్ వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టోల్‌గేట్ పరిసర ప్రాంతమం తా గులాబీ జెండాలతో నిండిపోయింది. జై బీఆర్ఎస్.. జై కేటీఆర్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.





అభిమాన నాయకుడు కోసం తరలివచ్చిన జనం

తమ అభిమాన నాయకుడిని చూసేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో అక్కడ సందడి నెలకొంది.ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు క్రమశిక్షణతో భారీ సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. పార్టీ పట్ల తమకున్న అభిమానాన్ని, నాయకత్వంపై ఉన్న నిబద్ధతను నినాదాలు, జెండాల ప్రదర్శన ద్వారా వ్యక్తం చేశాయి. రైతు గర్జన సభకు వెళ్తున్న కేటీఆర్‌కు మార్గమధ్యంలో నేరడిగొండ వద్ద లభించిన ఈ స్వాగతం పార్టీ శ్రేణుల ఉత్సాహాన్ని ప్రతిబింబిం చింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ని, పార్టీ నినాదాలతో తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

గాయత్రి వాటర్‌ఫాల్ సమీప అటవీ ప్రాంతంలో 'ఆగిందుడ్ రాయిత్ జంగో' సినిమా షూటింగ్



ఇచ్చోడ, నవంబర్ 1, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ గోండు సంస్కృతి, సంప్రదా యాలు, చారిత్రక వారస త్వాన్ని ప్రతిబింబించే 'ఆగిం దుడ్ రాయిత్ జంగో' సిని మా షూటింగ్ ప్రస్తుతం ఇంచ్చోడ మండలంలోని గాయ త్రి వాటర్‌ఫాల్ సమీప అట వీ ప్రాంతంలో కొనసాగుతోం ది.కుమ్రం భీమ్ ఆర్ట్స్ ప్రొడ క్షన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి కుమ్రం వెంకటేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో హీరోలుగా మడావి భూషణ్, కోర్వేత క్రాంతి, కిరణ్ నటిస్తున్నారు. నిర్మాతగా కిన్వట్‌కు చెందిన సుభాష్ కనకే వ్యవహరిస్తు న్నారు.కెమెరా విభాగంలో రాజేందర్, డ్రోన్ అక్షయ్,య శ్వంత్, సాయి కిరణ్ పని చే స్తుండగా, మేకప్ ఆర్టిస్ట్‌గా సుమిత్ సిటవర్ బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. పి. ఆర్ పి.గా పరచకి రమేష్ వ్య వహరిస్తున్నారు. ఆదివాసీ గోండు సమాజపు సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర ను భవిష్యత్ తరాలకు అం దించడంతో పాటు, ఆదివా సీ కళలు, సంస్కృతి, వార సత్వానికి వెండితెరపై గుర్తిం పు తీసుకురావడమే ఈ సి నిమా ప్రధాన లక్ష్యమని చి త్ర బృందం తెలిపింది.

రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ర్యాలీ.. పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి) న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' జాతీయ ర్యాలీలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓటు హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, ఇన్‌చార్జులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఢిల్లీకి తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

గిన్నిస్ ప్రపంచ రికార్డుకు ఖానాపూర్ చెందిన 6గురు కరాటే క్రీడాకారుల లక్ష్యం

సన్మానించిన భూక్యా జాన్సన్ నాయక్



ఖానాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి) ఖానాపూర్ పట్టణానికి చెందిన కరాటే క్రీడాకారులు గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించే లక్ష్యంతో నిర్వహించిన కరాటే కార్యక్రమంలో పాల్గొని, ఒకేసారి కరాటే చాప్స్ ప్రదర్శించడం ఎంతో అభినందనీయమని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించి, చిరు కానుకలను అందజేశారు. క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించాలని ఆకాంక్షించి క్రీడాకారులను సన్మానించారు అనంతరం కరాటే మాస్టర్ ఆరిఫ్ ఖాన్ ఆధ్వర్యం లో భూక్యా జాన్సన్ నాయక్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఆరిఫ్ ఖాన్, క్రీడాకారులు తుర్క అశ్రీత్ రెడ్డి, బత్తుల శశిర్, మైలారపు హనిత్య, మహమ్మద్ ఇక్లసుద్దీన్, అప్షిన్ మైషా, క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.

ఆత్మ హత్యలు చేసుకోవద్దు

ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం

ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శిం చిన కెటిఆర్

రూ 2 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1,(ప్రజా జ్యోతి) ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని, రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, ఆత్మ హత్యలు ఏమాత్రం చేసుకోవద్దని బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని త లమడుగు, భీంపూర్, బోథ్ మండలాలకు చెందిన రైతులు ఆత్మహత్యలు చేసుకోగా ఆదివారం వారి కుటుం బసభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించా రు. ఈ సందర్భంగా ఒక్కో రైతు కుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ చేతుల మీదు గా అందజేశారు. రైతులు ఎవరు ఆధర్య పడొద్దని బీ ఆర్ ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ వారికి భరోసా క ల్పించారు.

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు స్వాగతం పలికిన ఖానాపూర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



ఖానాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి) రైతాంగాన్ని దగా చేసిన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ఆదిలాబాద్ రైతు గర్జన సభకు తరలి వస్తుందా తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కి నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసిబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ స్వాగతం పలికి అదిలాబాద్ జిల్లా పర్యటనకు ఆహ్వానించారు

కుమారి గ్రామంలో శిక్షణ కలెక్టర్ల బృందం పర్యటన

--గ్రామస్థులతో ముఖాముఖి.. మౌలిక వసతులపై ఆరా

--పంచాయతీ రికార్డులు, నిధుల వినియోగంపై పరిశీలన



నేరడిగొండ, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):మండల పరిధిలోని కుమారి గ్రామంలో నూతన శిక్షణ కలెక్టర్ల బృందం ఆదివారం విస్తృతంగా పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ప్రజల జీవన విధానం, గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, వారికి అందుతున్న ప్రభుత్వ సౌకర్యాలపై ఆరా తీశారు. గ్రామస్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతుల లభ్యత, వాటి నిర్వహణ తీరుపై వివరాలు సేకరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పంచాయతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామపంచాయతీకి వివిధ మార్గాల ద్వారా సమకూరుతున్న నిధులు, వాటి వినియోగం, చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను గ్రామ సర్పంచ్ను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి నిధులను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశాలపై ఆరా తీశారు.ఈ పర్యటనలో ఎంపీడీవో ఎం. గంగాసాగర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, ఏఈఓ ప్రవంతి, పంచాయతీ కార్యదర్శి దత్త హరి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్, ఐకెపి కవిత, మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ రామోజీ నారాయణ, ఈజీఎస్ రాజేశ్వర్ తో పాటు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాయమైన సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచాయతీ ముఖ్య మైన,డాక్యుమెంట్లు ప్రభుత్వ రికార్డులు

హౌసింగ్ అధికారులు విచారణ చేస్తున్న క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా బైట ఎలా వెళ్ళింది

పంచాయతీకి సంబంధం లేని వ్యక్తి ద్వారా కార్యాలయ రికార్డు 250 జిరాక్స్ కాపీలు? అట్టి వ్యక్తి కు అధికారులకు సంబంధం ఏమిటి:బి

పంచాయతీ అధికారి సిబ్బందిపై పాలకవర్గ వార్డు సభ్యులతో కలిసి ఆరోపణలు చేసిన సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ ప్రశాంత్:బి

పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నాం.! జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు విచారణ చేపట్టి:

బాధ్యులైన అధికారి, సిబ్బందిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్:





నవంబర్1, సిర్పూర్ -టి కాని స్టేన్సీ కరస్పాం డెంట్ ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్రం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజక వర్గ మొట్టమొదటి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచాయతీ ముఖ్య మైన డాక్యుమెంట్లు, విలువైన ప్రభుత్వ రికార్డులు దొంగతనం జరిగినట్లు పాలకవర్గ వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ ఒడ్డేటి నాగమణి,ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత శాఖ అధికారి, సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేశారు .అనంత రం సర్పంచ్ ఒడ్డేటి నాగమణి ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ. మేజర్ గ్రామపంచాయతీ రికార్డులు ఓ ప్రైవేట్ వ్యక్తి చేతికి వెళ్లాయని అన్నారు.250 జిరాక్స్ కాపీలు రికార్డులు బయట వెళ్లడంతో అధికారిని నిలదీశారు. ఆ వ్యక్తి ఎవరు రికార్డు లకు వ్యక్తికి సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు. హౌసింగ్ అధికారులు విచారణ చేస్తున్న క్రమంలోనే ఇందిరమ్మ ఇండ్ల జాబితా లిస్టు బయట ఎలా వెళ్ళింది?: కార్యాల అధికారి, సిబ్బం ది ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై న్నట్లు పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పంచాయతీ కార్మికుల అటెండెన్స్ రిజిస్టర్ తో పాటు జీతభత్యాల లిస్టు,జనన రికార్డులు ఇందిరమ్మ ఇండ్ల జాబితా బయటకి పోవడంతో పలు ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయన్నారు. పాలకవర్గమైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులమైన తమకు తెలియకుండా జరుగుతు న్న ఈ ఉదంతం ద్వారా కార్యాలయంలో ఇంకా ఏం జరుగు తుంది ఇందులో ఎవరి ప్రమేయం ఉంది ఇంకా పలు ప్రభుత్వ విలువైన రికార్డులు దొంగతనం జరుగుతున్నట్లు ఆరో పణలు చేస్తూ అనుమానం వ్యక్తం చేశారు. తమ కార్యాలయంలో ఇలాం టి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దీనిపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ జిల్లా అధికారులు విచారణ చేపట్టి బాధ్యులైన అధికారి సిబ్బందిపై చర్యలు చేపట్టాలని కోరారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారి విచారణ చేపట్టుటకు ఆదేశించాలని కోరారు. లేనియెడల ఆందోళన లు ఉధృతం చేస్తామని మేజర్ పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ నాగమణి,ఉప సర్పంచ్ ప్రశాంత్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు విచారణ చేపట్టి బాధ్యులైన అధికారి సిబ్బందిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే

పుష్కలంగా నీరన్నా సాగుకు అందించని దుస్థితి రైతుల కన్నీళ్లు తుడిచేదె ప్పుడు?

రెండేళ్లు ఓపిక పట్టండి మళ్లీ కేసి ఆర్ వస్తారు... రైతుల కన్నీళ్లు తుడుస్తాడు

రైతు గర్జన సభలో ప్రభుత్వంపై విమర్శలు.. పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్..

రైతు కుటుంబాలకు బీఆర్ ఎస్ భరోసా

ఆదిలాబాద్ బ్యూరో నవంబరు 1 (ప్రజాజ్యోతి) ఇది ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువేనని, ప్రజలు, రైతులు ఏమాత్రం అధైర్య ప డవద్దని, బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ అన్నారు. నదులు, ప్రాజెక్టు లలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించలేకపోతుందని, అందుకని రైతులు పంటలు పండించుకోలేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. రైతులకు ఇచ్చే సహాయ సహకారాలు అందించడానికి చేతకాక ఎల్నినో పేరు చెప్పి తప్పించుకుంటూ రైతులు పంటలు పండించ వద్దని చెబుతున్నారని ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కార మేలక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభ రాజకీయంగా ప్రాధాన్య త సంతరించుకుంది. ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీ ఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటల నష్టం, సాగు నీటి కొరత, రైతుల ఆత్మహత్యలు తదితర అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రె స్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనపట్ల రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వ ల్ల రైతులకు ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందించడం లేదని, సాగునీటి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చి న హామీలను అమలు చే యకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పంట నష్టా నికి పరి హారం ఇవ్వాలి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణం గా పత్తి, సోయా తదితర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఎండిపోయిన పత్తి పంటకు ఎకరాకు రూ.25 వేల చొప్పున, సోయా తదితర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశా



రు. ఆదిలాబాద్ జిల్లాను కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించి రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు భరోసా, రుణమాఫీ హామీల అమలుపైనా ప్రభు త్వాన్ని నిలదీశారు. రైతు కుటుంబాలకు అండగా సభకు ముందు తలమడుగు మండలంలో ఆత్మహత్యకు పాల్పడిన రైతుల కుటుంబాలను కేటీఆర్ పరామర్శించారు. మృతిచెందిన నలుగురు రైతుల కుటుంబాలకు పార్టీ తరఫున ఒక్కో కుటుంబాని కి రూ.2 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించి భరోసా కల్పించారు. రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే వ్య వసాయ రంగాన్ని బలోపే తం చేయడంతో పాటు రైతులకు అండగా నిలవాల్సి న అవసరం ఉందని పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆది లాబాద్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం మరోవైపు జిల్లా లో బీఆర్ఎస్ పార్టీని బలో పేతం చేసే దిశగా నాయక త్వం అడుగులు వేస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ శ్రే ణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా భార్గవ్ దేశ్‌పాండే బీఆర్ఎస్‌లో చేరడం జిల్లాలో రాజకీయ చర్చకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎంపీ బాల్క సుమన్, భార్గవ్ దేశ్‌పాండే తదితర నాయకులు సభ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం తో పాటు ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో పార్టీ పున ర్వైభవానికి ఈ సభను వేది క చేసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



శివాలయం వద్ద నాట్య ప్రదర్శన



బోథ్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి) మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కైలాస్ టేక్డి వద్ద బెల్గాం గ్రామానికి చెందిన రుచిత రవీందర్ రెడ్డిల కూతురు శ్రీనిధి కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. నాట్య కళాకారుని అయిన శ్రీనిధి జిల్లా బాల కేంద్రంలో కూచిపూడి సర్టిఫికేట్ కోర్సు ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లుగా పేర్కొన్నారు. తన కూచిపూడి నృత్య ప్రదర్శన లు ఇదివరకే 108 ఆలయాల లో చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ మహారాజ్ లింభాజీ నృత్యాన్ని తిలకించి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నృత్య కలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మరింత ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ నృత్య కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ఆ శివుని ఆశీస్సులు శ్రీనిధి పై ఎల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు.

లక్కంపూర్ - జి గ్రామంలో వైభవంగా భోగి పండుగ సంబరాలు



నేరడిగొండ నవంబర్ 01 (ప్రజా జ్యోతి): మండలంలోని లక్కంపూర్ గ్రామ పటేల్ ఆధ్వర్యంలో ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం నియమనిష్ఠలతో ఘనంగా భోగి పండుగ నిర్వహించారు దీపావళి పండుగను పురస్కరించుకుని గ్రామ పటేల్ ఇంటి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పటేల్ ఇంటి వద్ద ఉన్న సాంప్రదాయ జెండా చుట్టూ గుస్సాడి సామాగ్రిని ఉంచి, భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థులంద రి భాగస్వామ్యంతో దండారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని సర్పంచ్ సుజాత గంగాధర్ మరియు గ్రామ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయాన్ని చాటుకున్నారు

భూలక్ష్మి మహాలక్ష్మి పోచమ్మ తల్లుల ఆశీస్సులతో సీతారాంపల్లి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ దంపతులు

సీతారాంపల్లిలో ఘనంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ తల్లుల కొలుపు ఉత్సవాలు





మంచిర్యాల, 1,నవంబర్ (ప్రజాజ్యోతి): సీతారాంపల్లి గ్రామములోని భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ తల్లుల ఆశీస్సులతో సీతారాంపల్లి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాల తో వర్ధిల్లాలని, గ్రామంపై అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ దంపతులు కోరుకున్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 09వ డివిజన్ సీతారాంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ దేవతల కొలుపు ఉత్సవాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందించ డంతో పాటు మన పూర్వీకుల సంప్రదాయాలను, సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సంధత్భంగా గ్రామస్తులు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ గారు, స్థానిక కార్పొరేటర్ సురిమిల్ల సౌమ్య గారు, గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మల్ పురి కాకో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్



దండేపల్లి,నవంబర్1 (ప్రజాజ్యోతి): మంచిర్యాల నియోజకవర్గం లోని దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పద్మల్ పురి కాకో అమ్మవారిని ఆదివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు మతి కొక్కిరాల సురేఖ, జిల్లా డీసీపీ శ్రీ భాస్కర్ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్లు నాగభూ షణం, ముత్యాల శ్రీనివాస్, ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్ తూముల నరేష్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరం



మంచిర్యాల, 1,నవంబర్ (ప్రజాజ్యోతి):మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్ కమ్యూనిటీ హాల్‌లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరం నిర్వహించామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు కోల్ మైన్స్ పెన్షన్ నిరంతరాయంగా పొందేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ లో తాము జీవించి ఉన్నట్లు ధ్రువీకరిస్తూ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం కల్పిస్తున్న కార్పొరేట్ పోస్ట్ రిటైర్‌మెంట్ మెడికేర్ స్కీం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య బీమా సదుపాయం పొందడానికి రిటైర్డ్ ఉద్యోగితో పాటు వారి జీవిత భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించడం అవసరమని తెలిపారు.ప్రస్తుతం ఇంటర్నెట్ కేంద్రాల్లో బయోమెట్రిక్ లేదా ఫేస్ అథెంటికేషన్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవకాశం ఉన్నప్పటికీ, కొంతమంది నిర్వాహకులకు సరైన అవగాహన లేకపోవడం, సాంకేతిక పొరపాట్లు జరగడం వల్ల పెన్షనర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల పెన్షన్లు నిలిచిపోవడం తో పాటు, అత్యవసర వైద్య అవసరాల సమయంలో మెడికేర్ బీమా సదుపాయానికి అంతరాయం కలిగే ప్రమాదం ఉందన్నారు.రిటైర్డ్ ఉద్యోగులు ఇటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా, జీవన్ ప్రమాణ యాప్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, చుక్కల నర్సయ్య, ఎం.సత్యనారాయణ, బాల్ రెడ్డి, మక్బుల్ ఖాన్, బంగారి మల్లయ్య, ఎస్.లక్ష్మీ నారాయణ తివారి లాల్,మంజులత, బంగారి సంధ్య, బంగారి లలిత, చుక్కల పద్మ తదితరులు పాల్గొన్నారు,

బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా నవీన్ కుమార్

శాలువాతో ఘన సన్మానం..

అభినందనలు తెలిపిన నాయకులు



కేరమేరి నవంబర్ 1 ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) సోషల్ మీడియా కన్వీనర్‌గా అలుగొట్టు నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బీజేవైఎం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెండ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎలగతి సుచిత్, జిల్లా ఇన్‌చార్జి మాదే మహేందర్ నవీన్ కుమార్‌కు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ బీజేవైఎం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్ల వినియోగంపై నిషేధం

అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిర్వహించరాదు

నిషేధాజ్ఞలను డిసెంబర్ 1 వరకు పొడిగింపు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల, 1,నవంబర్ (ప్రజాజ్యోతి): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజల శాంతిభద్రతలు, భద్రత, ప్రశాంత జీవనానికి విఘాతం కలగకుండా సిటీ పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేకుండా డీజే సౌండ్స్ వినియోగించడం, డ్రోన్లు ఎగురవేయడం, ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడంపై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని అన్నారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలను కొనసాగించినట్లు కమిషనర్ తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్యకరంగా ప్రవర్తించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, మహిళలు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1 వరకు ఈ నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని, అవసరమైతే పొడిగిస్తామని తెలిపారు. డీజే సౌండ్స్‌పై ఆంక్షలు విధించామని అన్నారు .అధిక శబ్దంతో డీజే సౌండ్స్ వినియోగించడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల ప్రశాంత జీవనానికి, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా డీజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సమీకరించే కార్యక్రమాలు, వేడుకల్లో మైక్ సెట్ వినియోగించాల్సి వస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతితోపాటు నిర్దేశించిన శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డ్రోన్లు వినియోగించరాదన్నారు .పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రోన్లను వినియోగించ రాదని కమిషనర్ హెచ్చరించారు. ప్రజా భద్రత, శాంతిభద్రతలు, కీలక ప్రాంతాల రక్షణ దృష్ట్యా డ్రోన్ల వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమాలు, వేడుకలు లేదా ఇతర అవసరాల కోసం డ్రోన్లు వినియోగించాలంటే సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనుమతి లేకుండా నిరసన కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు .రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్-2016లోని సెక్షన్ 7(1), 22(1) నుంచి , 22(2), (ఎ), 22(3), హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ సెక్షన్ 30, పోలీస్ యాక్ట్-1861 నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. నవంబర్ 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 6 గంటల వరకు సంబంధిత పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. బలవంతపు బంద్‌లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .బంద్‌లు, నిరసన కార్యక్రమాల పేరుతో వ్యాపార సముదాయాలు, సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఉద్యోగులు విధులకు హాజరుకాకుండా అడ్డుకోవడం, వ్యాపారులను, ఇతర వ్యక్తులను బెదిరించడం, ఒత్తిడి చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల స్వేచ్ఛకు, సాధారణ కార్యకలాపాలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్



223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ తదితర నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. పోలీసులకు సహకరించాలన్నారు .కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు. నిషేధాజ్ఞలను పాటిస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేకుండా డీజేలు, డ్రోన్లు వినియోగించడం, ముందస్తు అనుమతి లేకుండా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి మినహాయింపు లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలి..

నవంబర్ 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయండి

నవంబర్ 3న మందమర్రి మండలంలో సీపీఐ జిల్లా బృందం పర్యటన

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్

మంచిర్యాల, 1,నవంబర్ (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు పండక రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాలలోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా కార్యవర్గం, మండల, మున్సిపాలిటీ కార్యదర్శుల సమావేశం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కలవేన శంకర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను మధ్యస్థ కరువు ప్రాంతాలుగా ప్రకటించినప్పటికీ మిగిలిన ఏడు మండలాలను కూడా కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు సాగు కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 3వ తేదీన మందమర్రి మండలంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐ జిల్లా బృందం పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తుందని తెలిపారు. మరోవైపు ఎల్‌నినో ప్రభావాన్ని ఆసరాగా చేసుకొని నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచడంతో పేద ప్రజలు వాటిని కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బియ్యాన్ని కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. జిల్లాలోని మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన బియ్యం ధరలను తెలిపే ధరల పట్టిక బోర్డులను తమ మిల్లులు, దుకాణాల ముందు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతూ అధిక ధరలకు నిత్యావసర సరుకులు విక్రయించే వ్యాపారులపై అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువు మండలాల ప్రకటన, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై చర్యలు తదితర



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 10వ తేదీన మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కలవేన శంకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, జోగుల మల్లయ్య, రేగుంట చంద్రశేఖర్, ఖలీందర్ అలీఖాన్, చిప్ప నర్సయ్య, దాగం మల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్, రేగుంట చంద్రకళతో పాటు వివిధ మండల, మున్సిపాలిటీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించే వరకు యువతకు ఉచిత శిక్షణ, గ్రాండ్ టెస్టులు

మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్

గ్రాండ్ టెస్ట్‌కు 713 మంది అభ్యర్థుల హాజరు

మంచిర్యాల, 1,నవంబర్ (ప్రజాజ్యోతి): కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పోలీస్ శాఖ, మంచిర్యాల జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తూ హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడంతో పాటు పోటీ పరీక్షలకు మరింత సమర్థవంతంగా సిద్ధం చేసేందుకు క్రమం తప్పకుండా గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా నిర్వహించిన గ్రాండ్ టెస్ట్‌కు మొత్తం 713 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ విధానం, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, పరీక్షా ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రాబోయే నవంబర్ చివరి వారంలో, డిసెంబర్ 19న జరగనున్న కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్షల వరకు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. అభ్యర్థులు కేవలం తరగతులకు హాజరుకావడమే కాకుండా ప్రతి గ్రాండ్ టెస్ట్‌ను నిజమైన పోటీ పరీక్షగా భావించి తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకోవాలని సూచించారు. పరీక్ష అనంతరం అభ్యర్థులు చేసిన తప్పులను గుర్తించి వాటిని సరిదిద్దుకునేలా ప్రత్యేక మార్గదర్శకత్వం అందిస్తున్నామని, గ్రాండ్ టెస్టుల అనంతరం సబ్జెక్టు నిపుణులతో విశ్లేషణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తరగతుల్లో ప్రశ్నపత్రంలోని ముఖ్యమైన అంశాల విశ్లేషణ, అభ్యర్థులు చేసిన తప్పులను





గుర్తించడం, ప్రశ్నలను వేగంగా చదివి అర్థం చేసుకునే విధానం, సమయపాలన, సరైన సమాధానాలను ఎంపిక చేసుకునే మెళకువలు, తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు రాయడం, పరీక్ష సమయంలో ఒత్తిడిని అధిగమించడం మెరుగైన మార్కులు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై నిపుణులు మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు వివరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ కేవలం కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకే పరిమితం కాదని, కేంద్ర ప్రభుత్వ ఎస్ఎస్సీ ఉద్యోగాలు, బ్యాంకింగ్, ఎన్‌డీఏ, యూపీఎస్సీ, టీజీపీఎస్సీ తదితర వివిధ పోటీ పరీక్షలకు కూడా ఉపయోగపడే ప్రాథమిక పరిజ్ఞానం, పరీక్షా నైపుణ్యాలను అభ్యర్థులు అభివృద్ధి చేసుకోవచ్చని స్పష్టం చేశారు. సిలబస్‌పై అవగాహన, పరీక్షా విధానం, సమయపాలన, ప్రశ్నలను విశ్లేషించే సామర్థ్యం, సరైన సమాధానాన్ని గుర్తించే నైపుణ్యాలు అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత తమ భవిష్యత్తు లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకోవాలని, కానిస్టేబుల్, ఎస్ఐ, గ్రూప్ ఉద్యోగాలు, కలెక్టర్, ఐపీఎస్ అధికారి లేదా ఇతర ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగం ఏదైనా లక్ష్యంగా పెట్టుకున్నా సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి పరీక్షలో విజయం సాధించకపోయినా నిరుత్సాహపడకుండా చేసిన తప్పులను విశ్లేషించుకుని తదుపరి అవకాశానికి మరింత కష్టపడి సిద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, సమయపాలన, సరైన మార్గదర్శకత్వం ఉంటే పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సాధ్యమని తెలిపారు. యువతకు సరైన అవకాశాలు, నాణ్యమైన శిక్షణ, అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తే వారి ప్రతిభ, సామర్థ్యం, కృషితో మంచి ఫలితాలు సాధించగలరనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రస్తుత పోలీస్ నియామక పరీక్షలతో పాటు భవిష్యత్తులో నిర్వహించబడే వివిధ పోటీ పరీక్షల్లోనూ విజయం సాధించాలని డీసీపీ కోరారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న నోడల్ అధికారి, బెల్లంపల్లి ఆర్ఐ సంపత్‌తో పాటు ఆయన సిబ్బందిని డీసీపీ ఎ. భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు. అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ, భోజనం, వసతి, పరీక్షా సౌకర్యాలను సమర్థవంతంగా అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు ప్రశంసించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తూ మరింత మంది యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందిస్తాయని డీసీపీ తెలిపారు.

బియ్యం ధరలకు రెక్కలు.. పౌరసరఫరాల శాఖ ఎక్కడ?

కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయాలు

వ్యాపారులపై తనిఖీలు ఏవీ?.. అక్రమ నిల్వలను గుర్తించి చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్

ఆసిఫాబాద్, నవంబర్ 1 ప్రజా జ్యోతి జిల్లాలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ ఆరోపించారు. కొందరు వ్యాపారులు బియ్యం కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని, దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టకపోవడం వల్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.జిల్లాలోని బియ్యం ట్రేడర్లు, హోల్‌సేల్, రిటైల్ దుకాణాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎలాంటి సమాచారం కనిపించడం లేదన్నారు. బియ్యం నిల్వలు, కొనుగోళ్లు, విక్రయాలపై పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్నా వాటిని నియంత్రించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి జిల్లావ్యాప్తంగా బియ్యం వ్యాపార సంస్థలు, గోదాములు, హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా నిల్వ చేసిన బియ్యాన్ని గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి దుకాణంలో వివిధ రకాల బియ్యం ధరలను స్పష్టంగా తెలిపే ధరల పట్టికలను ఏర్పాటు చేయించాలని సూచించారు. వినియోగదారుల నుంచి నిర్ణీత ధరలకు మించి



వసూలు చేయకుండా పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు ఇప్పటికైనా నిద్రావస్థ వీడి క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయాలని దుర్గం దినకర్ డిమాండ్ చేశారు.

“ప్రేమకు ఎన్నో ముఖాలు”.. మానవ సంబంధాలకు అద్దం పట్టిన కథలు







సొతుకు రత్న జానకి కథా సంపుటి :ప్రేమకు ఎన్నో ముఖాలు” ని ఆవిష్కరించిన డాక్టర్ జల్ది విద్యాధర్

మంచిర్యాల, 1, నవంబర్ (ప్రజా జ్యోతి):“ ప్రేమకు ఎన్నో ముఖాలు ” ఉంటాయని, మానవ సంబంధాల్లో ప్రేమే ప్రధాన పాత్ర పోషిస్తుందని, ప్రేమ లోపించినప్పుడే బంధాలు విచ్ఛిన్నమవుతాయని ప్రముఖ రచయిత్రి సొతుకు రత్న జానకి అన్నారు. జిల్లా సాహితీ సంరక్షణ సమితి, లయన్స్ క్లబ్ మందమర్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్నేహ ఇన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రత్న జానకి రచించిన ‘ప్రేమకు ఎన్నో ముఖాలు’ కథల సంపుటిని ముఖ్య అతిథి డాక్టర్ జల్ది విద్యాధర్ ఆవిష్కరించారు. పలువురు రచయతల గురించి వారు రాసిన నవలలు, కథలు విశ్లేషణ చేశారు .ఇతర అంశాలపై అందికి అర్థం అయ్యేలా మాట్లడారు . విశిష్ట అతిథిగా శతావధాని డాక్టర్ మారేపల్లి వెంకట రమణ పట్వర్ధన్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, రచయితలు, కవులు పుస్తకంలోని కథలను విశ్లేషిస్తూ రచయిత్రిని అభినందించారు. ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ఈ కథా సంపుటికి ముందుమాట రాయడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొత్త రచయిత్రి తన పుస్తకానికి ముందుమాట రాయాలని ఫోన్‌లో సందేశం పంపినప్పుడు తొలుత పెద్దగా ఆసక్తి చూపలేదని, అయితే కొన్ని కథలు పంపించాలని కోరడంతో ఆమె పంపిన నాలుగు కథలను చదివి ఆశ్చర్యానికి గురయ్యానని యండమూరి తన కథ సంపుటి “ముందుమాట”లో తెలిపారు. ఇద్దరు తల్లుల ఆత్మవిమర్శ, తమ పొరపాట్లను గుర్తించడం, సొంత కుమారుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి కథ వంటి విభిన్న ఇతివృత్తాలు తనను ఆకట్టుకున్నాయని వివరించారు. మానవతావాదాన్ని ప్రతిబింబించే కథను ప్రతి ఇంటి పెద్ద చదవాల్సిన అవసరం ఉందన్నారు. బిస్కెట్లు వేస్తున్న అమ్మాయితో మాట్లాడే సందర్భంలో ‘నేను నా భార్యను తప్ప ఇంకెవరినీ ప్రేమించలేను’ అని చెప్పే పాత్ర తనకు తెలిసిన సాహిత్యంలో ఎక్కడా కనిపించలేదని, ఆ పాత్ర అనేక మంది పురుషుల మనస్తత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కథల్లో పాత్రల చిత్రణ బాగుందని, శైలి, శిల్పంతో పాటు కథన విభజనపై మరింత దృష్టి సారించి రచనలు కొనసాగిస్తే భవిష్యత్తులో వైవిధ్యమైన రచయిత్రిగా ఎదుగుతారని ప్రశంసించారు. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్ స్వయంగా ఫోన్ చేసి కథలను అభినందించడం రచయిత్రికి మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. ‘ప్రేమకు ఎన్నో ముఖాలు’ కథా సంపుటిలో 19 కథల ద్వారా నిత్య జీవితంలో ఎదురయ్యే సంఘటనలు, కుటుంబ బంధాలు, మానవ సంబంధాలు, ప్రేమలోని విభిన్న కోణాలను రచయిత్రి ఆవిష్కరించారని వక్తలు పేర్కొన్నారు. పుస్తకాన్ని సమగ్రంగా సమీక్షించిన దహెగాం సోముల చంద్రశేఖర్ కథల్లోని ఇతివృత్తాలు, పాత్రల స్వభావాలు, సామాజిక అంశాలను వివరించారు. వివిధ పత్రికల్లో ఉత్తమ రచనలుగా గుర్తింపు పొంది బహుమతులు అందుకున్న రత్న జానకి సాహితీ ప్రయాణాన్ని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని కథా సంపుటాలు, నవలలు రాయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రచయిత్రి సొతుకు రత్న జానకి మాట్లాడుతూ, తాను రచయిత్రిగా ఎదగడానికి తన భర్త సొతుకు సుదర్శన్ అందించిన ప్రోత్సాహం, ఆన్ని రకాల సహకారం ఎంతో ఉందని తెలిపారు. భర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని భావోద్వేగంగా అన్నారు. ప్రతి సంవత్సరం ఒక పుస్తకాన్ని వెలువరించాలన్నది తన ఆకాంక్ష అని తెలిపారు. 2023లో ‘మాకు ఉన్నాయి రెక్కలు’ వచన కవిత్వం, 2024లో ‘మనోహరాలు’ శ్రీపదాలు (లఘు ప్రక్రియ), 2025లో ‘సృష్టి సాక్ష్యాలు’ చిత్ర కవితలు, 2026లో నాలుగో సంపుటిగా నేడు ‘ప్రేమకు ఎన్నో ముఖాలు’ కథల పుస్తకాన్ని తీసుకురావడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. తన కథల్లో సమాజంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులను ప్రతిబింబించే ప్రయత్నం చేశానని, తన జీవితంలో చూసిన కొన్ని యథార్థ సంఘటనలకు కల్పనను జోడించి కథలుగా మలిచానని వివరించారు. అన్ని బంధాల్లోనూ ప్రేమే ప్రధానమని, ప్రేమ కొరవడినప్పుడే బంధాలు విచ్ఛిన్నమవుతాయని అన్నారు. ముఖ్యంగా వివాహ బంధాల్లో ఎక్కువగా నలిగిపోయేది మహిళలేనని, స్త్రీవాద కవయిత్రిగా తన రచనల్లో మహిళల భావోద్వేగాలు, కుటుంబ జీవితంలోని సమస్యలను ప్రతిబింబించే ప్రయత్నం చేశానన్నారు. అత్యాశలతో బంధాలను దెబ్బతీసుకునే భార్యలు కొందరైతే, వ్యసనాలకు బానిసలై భార్యల మనసును గాయపరిచే భర్తలు మరికొందరని పేర్కొన్నారు. భార్యాభర్తల మధ్య ప్రేమ చిరకాలం నిలిచినప్పుడే కుటుంబ బంధాలు బలంగా ఉంటాయని, అదే తన కథల ప్రధాన సారాంశమని వివరించారు . తన అభిమాన రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రచనలను ఏడో తరగతి నుంచే చదువుతున్నానని, తాను, తన అన్నయ్య ఆయనకు అభిమానులమని రత్న జానకి తెలిపారు. తన కథల పుస్తకానికి యండమూరి చేత ముందుమాట రాయించుకోవాలన్నది చిరకాల కోరిక అని, ఆ ఆశతో ఆయనను సంప్రదించానని, మొదట ఆయన బిజీగా ఉన్నారని తెలిసినా, కొన్ని కథలు పంపించాలని కోరడంతో నాలుగు కథలను పంపించానన్నారు. నాలుగు రోజులకు కథలను చదివి ముందుమాట అందించడమే కాకుండా, స్వయంగా ఫోన్ చేసి కథలు బాగున్నాయని అభినందించడం తనకు మాటల్లో చెప్పలేనంత ఆనందాన్ని కలిగించిందన్నారు. అంతేకాకుండా ‘ప్రేమకు ఎన్నో ముఖాలు’ అనే పేరును కూడా యండమూరి వీరేంద్రనాథ్ సూచించారని తెలిపారు . రచయిత్రి భర్త సొతుకు సుదర్శన్ మాట్లాడుతూ, తన భార్య రచయిత్రిగా ఎదగడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇంతమంది రచయితలు, సాహితీ అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో పుస్తకావిష్కరణ జరగడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఈ కథా సంపుటి తమ కుటుంబ గౌరవాన్ని మరింత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బయమ్మ, లమన్ సొతుకు సుదర్శన్, బాపురెడ్డి, తిరుపతిరెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు. అల్లాడి శ్రీనివాస్, శ్రీలక్ష్మి, బ్రహ్మయ్యాచార్య, పెంచాల శ్రీనివాస్, భూపతి సంతోష్, పోలు శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, అలాగే రచయిత్రి చిన్న నాటి స్నేహితులు ,పద్మావతి , రాళ్లబండి దేవిక–రాళ్లబండి రాజన్నదంపతులు , ఇతర సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సాహితీ సంరక్షణ సమితి, లయన్స్ క్లబ్ మందమర్రి సంస్థల పక్షాన రచయిత్రి సొతుకు రత్న జానకి, ఆమె భర్త సొతుకు సుదర్శన్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

రైతు గర్జన సభకు కోటపల్లి బీఆర్ఎస్ శ్రేణుల భారీ తరలింపు

రైతుల సమస్యలపై గళమెత్తేందుకు ఆదిలాబాద్‌కు పయనం

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):ఆదిలాబాద్‌లో నిర్వహిస్తున్న రైతు గర్జన బహిరంగ సభకు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు సభకు బయలుదేరాయి.ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, చైర్మన్లు, సోషల్ మీడియా వారియర్స్, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు ఉత్సాహంగా పయనమయ్యారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా రైతు గర్జన సభ నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రైతాంగానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై సభ వేదికగా గళమెత్తేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధమయ్యారు.బాల్క సుమన్ పిలుపు మేరకు కోటపల్లి మండలానికి చెందిన పార్టీ శ్రేణులు సమన్వయంతో భారీగా తరలివెళ్లడంతో



కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి.

యువ కార్మికుల జాతీయ సదస్సులో ప్రసంగించిన రాంశెట్టి నరేందర్

సంజీవరెడ్డికి భారతరత్న ప్రకటించాలి..

రాజ్యసభకు ఎంపిక చేయాలి.

మందమర్రి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ యంగ్ వర్కర్స్ జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంజీవరెడ్డి నాయకత్వంలో ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ సహకారంతో సింగరేణిలో యూత్ ఐఎన్టీయూసీని బలోపేతం చేస్తున్నామని, ఆయన ప్రోత్సాహంతోనే రాహుల్ గాంధీని కలిసి బొగ్గు గని కార్మికుల సమస్యలను వివరించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన డాక్టర్ బి. జనక్ ప్రసాద్, సత్యజిత్ రెడ్డి, ఆర్.డి. చంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి ఆరు దశాబ్దాలుగా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి ఆయనను రాజ్యసభకు ఎంపిక చేయాలని, కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని కోరుతూ రాంశెట్టి నరేందర్ ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిని జాతీయ కార్యవర్గ సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఐఎన్టీయూసీ సింగరేణి నాయకులు కారుకూరి మనోజ్, చెలుముల అవినాష్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి)మేజర్ గ్రామపంచాయితీ రికార్డులు దొంగతనం జరగలేదు. కార్యదర్శి శ్రీనివాస్

సమాచార హక్కు చట్టం దరఖాస్తు ద్వారా ఓ వ్యక్తి కోరిన సమాచారం ఎంపీఓ ఆదేశాలతో అంద జేయడం జరిగింది

అందజేసిన జిరాక్స్ లు క్లారిటీగా లేవు క్రింది భాగం రాలేదని మళ్లీ రికార్డులు అందజేయా మండల పంచాయతీ అధికారిని కోరగా వారి ఆదేశాలతో:

కార్మికుల అటెండెన్స్ రిజిస్టర్,జీతాల లిస్టు జనన రికార్డుల రిజిస్టర్స్ కాపీలు క్లారిటీగా జిరాక్స్ తీసి తన టేబుల్ పై పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు:

పై రికార్డులు కార్యాలయ సిబ్బంది బయటకు తీసుకు వెళ్లారు. బయట ఎలా వెళ్ళిందో తనకు తెలియదు.దానికి పూర్తి బాధ్యత సిబ్బందిదే:

నవంబర్1,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మేజర్ గ్రామపంచాయతీ కి సంబంధించిన ప్రభుత్వ రికార్డులు,పలు ముఖ్య మైన,డాక్యుమెంట్లు దొంగలించబడ్డాయని మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ వార్డ్ సభ్యులతో కలిసి ఆరోపించిన సర్పంచ్ ఓడ్డేటి నాగమణి ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్ ఆరోపణలపై స్పందించిన పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ పాలక వర్గం చేసిన ఆరోపణ లను ఖండించారు. ప్రజాజ్యోతి నియోజక వర్గ ప్రతినిధి కబీర్ అహ్మద్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను వివరణ కోరగా కార్యాలయనికి సంబంధించిన ఎలాంటి రికార్డ్ దొంగతనం జరగలేదన్నారు.సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రవేట్ వ్యక్తి చేతికి గ్రామ పంచాయతీ రికార్డులు 250 జిరాక్స్ కాపీలు ఎలా వెళ్లాయో తెలియదన్నారు. ఆర్టిఐ దరఖాస్తు ద్వారా ఓ వ్యక్తి ఎంపిఓ ను కోరిన సమాచారం మేరకు కార్మికుల అటెండెన్స్, రిజిస్టర్,జీతాల లిస్టు, జనన రికార్డులు జిరాక్స్ రూపంలో అంద జేయడం జరిగిందని అన్నారు. పై రికార్డులు క్లారిటీగా లేవని క్రింది భాగం జిరాక్స్ లో రాలేదు.మళ్లి రికార్డులు అందజేయాలని సహా చట్టం దరఖాస్తు దారులు మండల పంచాయతీ అధికారిని కోరగా, నాపై అధికారి నాకు లెటర్ పంపించి ఆదేశాలు ఇవ్వడంతో రికార్డులను జిరాక్స్ క్లారిటీగా తీసి తన ఆఫీసు కార్యాలయం టేబుల్ పై పెట్టాలని సిబ్బందిని ఆదేశించడం జరిగిందని అన్నారు. కార్యాలయ సిబ్బంది జిరాక్స్ కొరకు రికార్డు బయట తీసుకు వెళ్లి కార్యాలయానికి తీస్కో వచ్చారన్నారు. తన కార్యాలయంలో జరిగిన ఉదంతం నాకు తెలియదని దానికి పూర్తి బాధ్యత సిబ్బందిదే అన్నారు



మీడియా వివరణ లో కార్యదర్శి తో ప్రస్తావించిన ప్రశ్నలు

సహ చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని అమౌంట్ పే చేయకుండా నే ఇవ్వొచ్చా?రికార్డులు క్లారిటీగా కావాలని అడిగితే సహా చట్టం ఫిర్యాదు లేకుండానే ఇవ్వొచ్చా? సమాచారానికి సంబంధించిన జిరాక్స్ కాపీలు ఎన్ని దానికి అమౌంట్ ఎంత చెల్లించాలి?నిర్ధారణ చేయకుండా అమౌంట్ పే చేయకుండా ఇవ్వొచ్చా?మీ కార్యాలయానికి సంబంధించిన రికార్డు జిరాక్స్ కాపీలకు మీ చిరునామాకు డిడి రూపంలో లేదా కార్యాలయ అకౌంట్ లో జమ చేయవలసి ఉండదా?

వివరణలో పంచాయతీ కార్యదర్శి సమాధానం

అమౌంట్ చెల్లించిన తర్వాతతే జిరాక్సులు అందజేయవలసి ఉంటుంది.రికార్డులు మళ్లి కావాలంటే సహచట్టం ఫిర్యాదు అవసరం. జిరాక్స్ కాపీలకు సంబంధించిన మొత్తాన్ని కార్యాలయ చిరునామాకు లేదా ఖాతాలో పే చేయవలసి ఉంటుంది. అప్పుడే సహ చట్టానికి సంబంధించిన జిరాక్స్ కాపీలను అందజేయడం జరుగుతుంది కానీ ఎంపీఓ ఆదేశాలు వారు నాకు ఒక లెటర్ పంపించి ఇవ్వమని ఆదేశించడంతో పై రికార్డులను సిబ్బందికి అందజేసి జిరాక్సులు తీసి కార్యాలయంలో తన టేబుల్ పై ఉంచాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత ఏం జరిగిందో నాకు తెలియదని రికార్డులు బయటకు ఎలా వెళ్ళిందో తనకు తెలియదన్నారు. దానికి పూర్తి బాధ్యత తన కార్యాలయ సిబ్బందిదే అన్నారు.

జిరాక్సు తీసి

జిరాక్స్ కాపీలు ఇవ్వాలని కోరడంతో ఇవ్వడం జరిగిందని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

పోలీస్ సైరన్‌కు భయపడి పరుగులు తీసి..

మొయినాబాద్: స్నేహితుడి బర్త్‌డే సందర్భంగా చేసుకున్న పార్టీ ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌కు చెందిన మోక్ష సాయిచరణ్ (19), నగరంలోని బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20) మొయినాబాద్‌లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం వీరితోపాటు చదివే స్నేహితుడి పుట్టినరోజు ఉండడంతో పది మంది కలిసి మొయినాబాద్‌లో బర్త్‌డే పార్టీ చేశారు. అనంతరం మద్యం పార్టీ చేసుకోవడానికి బాటిళ్లు తీసుకుని పెద్దమంగళారం రోడ్డులోని పద్మావతి ఫంక్షన్‌హాల్ వెనుకవైపునకు వెళ్లారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం సైరన్ వేసుకుంటూ వెళ్లడంతో విద్యార్థులు భయపడి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి పరుగులు తీశారు. అక్కడ రైతు అడవి పందుల నుంచి కాపాడుకోవాలని వరిచేను చుట్టూ ఓ వైరుతో కంచె వేసి దానికి కరెంట్ షాక్ పెట్టాడు. ప్రమాదవశాత్తు ఆ తీగలకు తగిలి విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు విద్యార్థుల మృతితో కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ప్రమాద స్థలాన్ని శనివారం ఉదయం చిలుకూరు సెక్షన్ విద్యుత్ ఏఈ శివరామకృష్ణ పరిశీలించారు.

నీటి కోసం స్ఫూర్తిగా నిలిచిన..

ఆదర్శ నగర్ కాలనీ వాసులు

జహీరాబాద్ : ఎల్-నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తనున్న తీవ్ర నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీవాసులు ఆదర్శంగా నిలిచారు. నీటి వృథా నివారణే లక్ష్యంగా ఆదివారం కాలనీలో స్వచ్ఛందంగా ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే కాలనీవాసులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్-నినో వల్ల వచ్చే ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని వివరించారు. నీటిని పొదుపుగా వాడటం, పైపుల లీకేజీలను అరికట్టడం, ఇంకుడు గుంతలు తవ్వడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మమ్మద్ యూనివర్స్ , వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆదర్శనగర్ వాసులు చేపట్టిన ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని కాలనీలకు ఆదర్శమని, మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంట్లో నీటి పొదుపు పాటిస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన వెంకట్ రెడ్డి, సూర్ రెడ్డి, సుభాష్ రావు, యోగా గురువు నారాయణరెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, శంకరప్ప పాటిల్, పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు అరుణ్ కుమార్, జహంగీర్, నర్సింలు, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాములు, హన్మ గౌడ్, గోపాల్, మల్లికార్జున్, ప్రభాకర్, నవీన, శివరాజ్, శంకర్, లింగన్నతో పాటు మహిళా ప్రతినిధులు, యోగా సమితి సభ్యులు, వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో రూ.60 లక్షల నకిలీ నోట్లు పట్టివేత!

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా నకిలీ కరెన్సీ నోట్లు పట్టుబడటం కలకలం రేపింది. రైలు ద్వారా తరలిస్తున్న రూ.60 లక్షల విలువైన నకిలీ నోట్లను రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రాజస్థాన్‌లోని బికనీర్ ప్రాంతానికి చెందిన శివరతన్ మహియాను అరెస్ట్ చేశారు.